# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

వరంగల్ సంపుటి : 2 సంచిక : 173 శనివారం 27 - 07 - 2024 పేజీలు : 08 వెల : 5



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన యువతి యువకులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209


## తెలంగాణ యువతకు అండగా ప్రభుత్వం

- ప్రభుత్వ ఖాళీల భర్తీకి తోణ చర్యలు
- ఫైర్‌మెన్ పాసింగ్ ఔట్ పరేడ్‌లో సిఎం రేవంత్



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు జూలై26 :ఏ ఆకాంక్షతో యువత తెలంగాణ పోరాటంలో పాల్గొన్నారో.. ఆ ఆకాంక్షను గత ప్రభుత్వం నెరవేర్చలేదని సిఎం రేవంత్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేశామన్నారు. తెలంగాణ విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖలో భర్తీ అయిన 483 మంది ఫైర్‌మెన్ అభ్యర్థులు శిక్షణ పూర్తి చేసుకున్నారు. తెలంగాణ విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వీరంతా నాలుగు నెలలుగా తీసుకుంటున్న శిక్షణ పూర్తయింది. ఈ క్రమంలోనే అభ్యర్థుల పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..ఫైర్ మెన్ శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణ పూర్తిచేసుకున్న మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు గుండెలనిండా సంతోషిస్తున్నారని అన్నారు. సమాజాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో

2లో

## అమరజవాన్లకు ప్రధాని మోదీ ఘన నివాళి



ఢిల్లీ,జులై 26 : కార్గిల్ 25వ విజయ్ దివస్ సందర్భంగా కార్గిల్‌లోని ద్రాస్‌లో యుద్ధవీరుల స్మారకాన్ని ప్రధాని మోదీ శుక్రవారం సందర్శించారు. యుద్ధంలో ప్రాణాలర్పించిన సైనికులకు నివాళి అర్పించారు. వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అమర జవాన్ల కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మోదీ చివరిసారిగా 2022లో కార్గిల్‌లో సైనికులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం వద్ద కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, ద్రాస్‌లోని కార్గిల్ యుద్ధ స్మారకం వద్ద చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ నివాళి అర్పించారు.

**మోదీ మాట్లాడుతూ..**

"దాయాది పాకిస్థాన్ గతంలో పాల్పడిన వికృత ప్రయత్నాలు ఫెయిల్ అయ్యాయి. అయినా, చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు. పైగా ఉగ్రవాదం, ప్రాక్సీ వార్ పేరుతో కవ్వింపులకు పాల్పడుతూనే ఉంది. ఇవాళ నా మాటలు ఉగ్రవాదులను తయారుచేస్తున్న వారికి (పాక్ సైన్యం) నేరుగా వినిపిస్తాయి. వారిని పెంచి పోషిస్తున్న దుర్మార్గపు కుట్రలు ఎన్నటికీ ఫలించవు. మా సైన్యం ఉగ్రవాదాన్ని నలిపివేసి, శత్రువులకు తగిన జవాబిస్తుంది. కార్గిల్ యుద్ధానికి లద్దాఖ్ సాక్షిగా నిలుస్తుంది. అమరుల త్యాగాలకు గుర్తుగా విజయ్ దివస్ జరుపుకుంటున్నాం. మన బలానికి, సహనానికి,

### పాకిస్థాన్‌కి గట్టి హెచ్చరిక



వాస్తవాలకు ఈ విజయగాథ నిదర్శనం. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారు. కార్గిల్ యుద్ధ సమయంలో సామాన్యుడిగా సైనికుల మధ్య ఉండే అదృష్టం నాకు దక్కింది. దేశం కోసం వారు చేసిన

2లో

## సత్వరమే పెద్దవాగు మరమ్మత్తులు

- అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : పెద్దవాగు ప్రాజెక్టు ఆయకట్ట మరమ్మత్తు పనులు సత్వరమే చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆదేశించారు. ఈ వానాకాలంలోనే రైతులకు సరిపడ సాగునీరు అందే విధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని మరమ్మత్తులు కోసం ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలని సూచించారు. ప్రాజెక్టు తాత్కాలిక మరమ్మత్తులు, బండ్ ఫార్మేషన్ అప్రోచ్ కెనాల్ పనులు కోసం అడిగినే వెంటనే స్పందించి సీఎం రేవంత రెడ్డి , నీరు పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేసిన్నట్లుగా ఆయన తెలిపారు. రూ. 3 కోట్ల 50 లక్షలతో ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సీజన్ లోనే ప్రాజెక్ట్ తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి ఆయకట్టు కింద రైతుల పంటలకు సాగునీరు ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులకు మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తు పనులు కోసం వెంటనేస్పందించి నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కన్నెపల్లిని సందర్శించిన బిఆర్ఎస్ బృందం



కరీంనగర్,జూలై26తెలంగాణ ముచ్చట్లు : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శన రెండో రోజు కొనసాగుతున్నది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో హైదరాబాద్ నుంచి బయల్దేరిన ప్రజా ప్రతినిధుల బృందం.. గురువారం సాయంత్రం కరీంనగర్‌లో లోయర్ మానేరు రిజర్వాయర్‌ను పరిశీలించిన విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం రామగుండం ఎన్టీపీసీ నుంచి కన్నెపల్లికి బయల్దేరి వెళ్లిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. మంచిర్యాల జిల్లా ఇందారం వద్ద నీటి ప్రవాహం లేక ఎండిపోయిన గోదావరి నదిని పరిశీలించారు. అనంతరం కాళేశ్వరం ఆలయానికి చేరుకున్న కేటీఆర్‌కు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామి సన్నిధిలో కేటీఆర్ ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం కన్నెపల్లి పంపు హౌజ్‌కు చేరుని పంప్ హౌస్‌ను పరిశీలించారు.

## రైతురుణమాఫీపై కొత్త తంటా

- ఇచ్చిన డబ్బులు మిత్తిలకే పోతున్నాయి
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : రైతు రుణమాఫీ విషయంలో ఇచ్చిన మాట తప్పి.. ఆలస్యం చేయడం వల్ల రైతులకు కొత్త సమస్యలు మొదలయ్యాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. ఏడు నెలల వడ్డీపై రైతులను బ్యాంకులు వేధిస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దీనిపై వెంటనే ప్రభుత్వం స్పందించిన రైతులకు అండగా



నిలబడాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ఎక్స్ వేదికగా హరీష్ రావు

2లో



## రైతాంగాన్ని ఆదుకునేలా బడ్జెట్

### బడ్జెట్‌పై విమర్శలను తిప్పికొట్టిన జగ్గారెడ్డి

హైదరాబాద్,జూలై 26 : తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర

2లో

### వ్యవసాయానికి 72వేల కోట్లు

## కేటాయించడం అరుదు

- దేశంలోనే చరిత్ర సృష్టించిన తెలంగాణ ప్రభుత్వం
- ఇంతగొప్ప బడ్జెట్ ఎప్పడైనా పెట్టావా కేసిఆర్
- కేంద్ర బడ్జెట్‌పై ఎందుకు మాట్లాడడం లేదో తెలియదా
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ,తెలంగాణ ముచ్చట్లు : భవిష్యత్తులో బడ్జెట్‌ను చీల్చి చెండాడుతామంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్‌ను ప్రజలు చీల్చి చండాడితేనే ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవక ఏడు సీట్లలో డిపాజిట్ కోల్పోయారని వ్యాఖ్యలు చేశారు. నీ స్థానంలో ఎవరున్నా రాజకీయాలు బంద్ చేసుకొని శాశ్వతంగా రాజకీయాలు విరమించుకోవాలి. ఎనిమిది



నెలలు ఇంట్లో ఉండి మధ్యలో రెండుసార్లు అసెంబ్లీ నడిచినా రాలేదని అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రానికి వ్యవసాయ రంగానికి 72 వేల కోట్లు కాంగ్రెస్

2లో

# సంపాదకీయం

## హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి అడుగులు

హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కావాల్సి ఉంది. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు, దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్చలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి రాకుండా చూసుకోవాలి. ఈ క్రమంలో బడ్జెట్ ప్రతిపాదనలను చూశాక హైదరాబాద్ రూపురేఖలు మారబోతున్నాయి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో నగర అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించారు. శంషాబాద్ విమానాశ్రయం వరకూ మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ.1500 కోట్లు, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు రూ.1,525 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు, మెట్రో వాటర్ వర్క్సుకు రూ.3,385 కోట్లు కేటాయించారు. నగరంలో పారిశుద్ధ్య, మురుగు, నీటి, తాగునీటి సమస్యలు గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు భట్టి విమర్శించారు. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కేటాయింపులు ఇంతగా గతంలో ఎప్పుడూ జరగలేదు. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన డానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయాన్ని చేస్తుంది. ఈ సంస్థలో ఆస్తుల పరిరక్షణకు, విపత్తుల నిర్వహణకు ప్రత్యేక విభాగాలు ఉంటాయి. బడ్జెట్‌లో హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు కేటాయించారు. దీంతో ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడానికి వీలవుతుంది. అలాగే అన్యక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు వీలవుతుంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్ధతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చెందుతుంది. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించుకుంటాయి. ఈ ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ.1500 కోట్లు ప్రతిపాదించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చూడాలి. ఇకపోతే జిహెచ్ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రూ.3,065 కోట్లు కేటాయింపు కూడా కలసి రానుంది. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, ఓఆర్ఆర్‌కు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, పాత నగరానికి మెట్రో విస్తరణకు రూ.500 కోట్లు, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌కు రూ.50 కోట్లు కేటాయింపు జరిగింది. ఇవన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్ఓ, వీఆర్ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్ట య్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టింది. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త ఆలోచన చేసి, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ హైడ్రా అనే ఓ ప్రత్యేక విభాగాన్నే ఏర్పాటు చేశారు. బడ్జెట్‌లో 'హైడ్రా'కు 200 కోట్ల రూపాయల కేటాయింపు ప్రభుత్వ సంకల్ప శుద్ధికి నిదర్శనం. జీహెచ్ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరిం చేందుకు సీఎం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి రానున్నాయి.

# వ్యవసాయానికి 72వేల కోట్లు కేటాయించడం అరుదు

కేటాయించిందని చెప్పుకొచ్చారు. నువ్వు ఏనాడైనా పెట్టావా కేసీఆర్ అంటూ ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం ఘోరంగా బడ్జెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని నిలదీశారు. బీజేపీలోకి బీఆర్ఎస్ విలీనానికి చర్చలు జరుగుతున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అటువైపు అడుగులు పడుతున్నాయనడానికి ఇదే నిదర్శనమన్నారు. రేపు లోకల్ బాడీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఉంటే అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. బ్రాహ్మణ వెల్లంలో పది రోజుల్లో ట్రయల్ రన్ ఉంటుందని, డిసెంబర్‌లోపు కాల్వల నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం తవ్వేందుకు అమెరికా నుంచి మిషన్ బేరింగ్ వచ్చే నెల 10న వస్తుందన్నారు. త్వరలోనే సొరంగ నిర్మాణం పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. తమది రైతు ప్రభుత్వం అనడానికి నిదర్శనం రాష్ట్ర బడ్జెట్‌లో 72,659 కోట్ల రూపాయలు వ్యవసాయ రంగానికి కేటాయించడమే నిదర్శనమని కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై శుక్రవారం నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రుణమాఫీకి 31 వేల కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. దక్షిణ తెలంగాణ లోని ప్రాజెక్టుల పూర్తికి పెద్ద ఎత్తున నిధుల కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం, శివన్న గూడెం, బ్రాహ్మణ వె÷-లలెముల, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ వంటి ప్రాజె క్టుల పూర్తికి ఎక్కువ నిధులు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృ ద్ధికి 29 వేల కోట్ల రూపాయలు, ఆర్ అండ్ బికి 7,315 కోట్ల రూపాయల కేటాయించినట్లు చెప్పారు. కేంద్ర బ్జడెట్లో రాష్ట్రానికి కేంద్రం మొండి చేయి చూపించిందని విమర్శించారు. తెలంగాణ నిధులు కేటా యింకపోవడం బీజేపీకి తెలంగాణపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీకి రెండు నెలల్లో టెండర్లు పిలుస్తామన్నారు. ఎస్ఎల్బీసీ సొరంగం తవ్వేందుకు అమెరికా నుండి మిషన్ బేరింగ్ ఆగస్ట్10న వస్తున్నాయని చెప్పారు. త్వరలోనే సొరంగ నిర్మాణం పూర్తి చేసి 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని తెలిపారు. తెలంగాణకు అన్యాయం చేసేలా కేంద్రం బ్జడెట్ పెడితే ఎందుకు కేసీఆర్ మాట్లాడలేదని ప్రశ్నించారు. బీజేపీలోకి బీఆర్ఎస్ విలీనానికి చర్చలు జరుగుతున్నాయని అటువైపు అడుగులు పడుతున్నాయనడానికిదే నిదర్శనమని అన్నారు. రేపు లోకల్ బాడీ ఎన్నికల వరకు బీఆర్ఎస్ ఉంటే అడ్రస్ లేకుండా చేస్తామన్నారు.

కాగా.. తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేసీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే... సభలో బడ్జెట్ ప్రసంగం ముగింపు రెండు నిమిషాల ముందే బయటకు వచ్చిన కేసీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రతిపక్ష నేతగా తొలిసారి మాట్లాడారు. దాదాపు పదేళ్ల

# రైతురుణమాఫీపై కొత్త తంటా

స్పందిస్తూ.. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామన్న మాట తప్పి, 7 నెలల తర్వాత ఆ పక్రియను ప్రారంభించడం వల్ల రైతులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ముందుగా ఏడు నెలల వడ్డీ చెల్లించాకే, రుణ మాఫీ చేస్తామని బ్యాంకర్లు వేధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చెప్పిన రుణమాఫీ దేవుడెరుగు, వడ్డీ చెల్లించేందుకు కొత్తగా అప్పులు చేయాల్సి వస్తుందని బాధపడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి డిసెంబర్ నుంచి జూలై దాకా వడ్డీని తామే భరిస్తామని, రైతుల నుంచి వసూలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలానికి చెందిన ఒక రైతు క్రాప్ లోన్‌ను, రూ.9000 మిత్తి కట్టించుకున్నాకే క్లోజ్ చేశారన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలానికి చెందిన రైతులకూ ఇదే పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. తనకు రైతులు పంపిన విజ్ఞప్తులను ప్రభుత్వ పరిశీలనకు పంపుతున్నానని... పరిష్కరించాలని కోరుతున్నట్లు హరీష్‌రావు ట్వీట్ చేశారు. లక్ష రూపాయల రుణాలు మాఫీ అని ప్రకటించినప్పటికీ కొన్ని చోట్ల మాత్రం మొత్తం రుణాలు మాఫీ కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఏర్పాడ్డాయి. ఓ రైతులు లక్ష రూపాయల రుణం ఉండగా కేవలం మూడు వేలు మాత్రమే మాఫీ అయినట్లు తెలుస్తోంది. మరికొన్ని చోట్ల బ్యాంకులు వడ్డీలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. దీంతో రైతులు ఏం చేయాలో తెలియక అయోమయంలో ఉండిపోయే పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ విధానం మరోమారు బయటపడిందని హరీశ్‌రావు విమర్శించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పూర్తిగా విఫలమైందని, ప్రైవేటు బీమా కంపెనీలకు లబ్ధి చేకూర్చడానికే దాన్ని వాడుకుంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ జైరామ్ రమేశ్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అదే పథకానికి రెడ్ కార్పెట్ పరిచి అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని ఆక్షేపించారు. అదానీకి భాజపా దోచిపెడుతుందని రాహుల్ గాంధీ అంటే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అదానీతో రూ.వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంటోందన్నారు. దిల్లీ కాంగ్రెస్ చెబుతున్నది నిజమా? తెలంగాణ కాంగ్రెస్ చెబుతున్నది నిజమా?..ఏది వాస్తవమో స్పష్టత ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# అమర జవాన్లకు ప్రధాని మోదీ ఘన నివాళి

పోరాటం నా మనసులో నిలిచిపోయింది. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నాం. ఆర్టికల్ 370ని రద్దు చేసి త్వరలో 5 ఏళ్లు పూర్తవుతుంది. ఇప్పుడు రాష్ట్ర ప్రజలు సరికొత్త భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నారు. కశ్మీర్‌లో శాంతిని నెలకొంటోంది" అని మోదీ తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రధాని మోదీ 'షహీద్ మార్గ్' (వాల్ ఆఫ్ ఫేమ్)ను సందర్శిస్తున్నారు. సందర్శకుల పుస్తకంపై సంతకం చేసి కార్గిల్ యుద్ధ కళాఖండాల మ్యూజియాన్ని పరిశీలించారు. వీటన్నింటి తరువాత వీర్ భూమిని కూడా సందర్శించి.. షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తారు. కార్గిల్ విజయ్ దివస్ రజతోత్సవ వేడుకల్లో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పాల్గొన్నారు. ఆయనతో పాటు కార్గిల్ యుద్ధ సమయంలో ఆర్మీ చీఫ్‌గా పనిచేసిన జనరల్ వీపీ మాలిక్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జనరల్ మాలిక్ ద్రాస్‌లోని లామోచెన్ వ్యూ పాయింట్‌లో 1999 యుద్ధ అనుభవజ్ఞులను, వారి కుటుంబాలను కూడా కలిశారు. అంతకుముందు ఆర్మీ చీఫ్ చినార్ కార్ప్స్, ఎల్ఓసీ వద్ద భద్రతా పరిస్థితిని సమీక్షించారు.

**మీ త్యాగం మరువలేనిది: ముర్ము**

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము (%ణతీశీబజూఖనఱ వీబతీఎబ%) అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. "భారత దేశ సాయుధ దళాల ధైర్యం, పరాక్రమానికి ప్రతీక, విజయగాథ ఈ కార్గిల్ దివస్. 1999 నాటి కార్గిల్ యుద్ధంలో మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన జవాన్లందరికీ నివాళులర్పిస్తున్నా. వారి త్యాగం, శౌర్యం నుంచి దేశ ప్రజలు స్ఫూర్తి పొందుతారు" అని ముర్ము ఎక్స్‌లో చేసిన పోస్ట్‌లో పేర్కొన్నారు.

**కార్గిల్ డే ప్రాముఖ్యత..**

మే 5, 1999న పాకిస్తాన్ చొరబాటు తర్వాత, మే నుంచి జులై వరకు కార్గిల్ పర్వత శ్రేణులలో భారతదేశం, పాకిస్తాన్ మధ్య యుద్ధం జరిగింది. దాదాపు 84 రోజుల పాటు యుద్ధం జరగ్గా, జులై 26, 1999న భారతదేశం విజయం సాధించింది. అప్పటి నుంచి ఈ రోజును కార్గిల్ విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నాం. భారత సైనికుల త్యాగం, ధైర్యాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం జులై 26న కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు నిర్వహిస్తున్నాం.

తర్వాత కేసీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. బ్జడెట్లో రాష్ట్ర ప్రభుత్వం రైతులను, వృత్తి కార్మికులను వంచించిందని విమర్శించారు. బడ్జెట్ అంతా ట్రాష్. గ్యాస్ అని.. ఈస్ట్‌మన్ కలర్ మాదిరిగా చెప్పారని దుయ్యబట్టారు. ఓ కథ చెప్పినట్లు ఉందంటూ ఎద్దేవా చేశారు. బడ్జెట్‌లో పారిశ్రామిక పాలసీ లేదని.. ఐటీ పాలసీ లేదని అన్నారు. పేదలకు సంబంధించి ఈ సర్కారుకు ఓ పాలసీ అంటూ లేదన్నారు. ఇది పేదల, రైతు బ్జడెట్ కాదన్నారు. ఎవరి బ్జడెట్ అనేది విశ్లేషణలో తెలుస్తుందని.. భవిష్యత్తులో దీన్ని చీల్చి చెండాడతామంటూ మాజీ ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బడ్జెట్‌పై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా గట్టి కౌంటర్ ఇచ్చారు. కేంద్ర బ్జడెట్‌పై స్పందించని కేసీఆర్.. రాష్ట్ర బ్జడెట్ మీద మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి సీతక్క విమర్శించారు. కేంద్ర బ్జడెట్‌పై మాట్లాడని కేసీఆర్.. రాష్ట్ర బ్జడెట్‌ను విమర్శించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని మంత్రి అన్నారు.

# రైతాంగాన్ని ఆదుకునేలా బడ్జెట్

బడ్జెట్ అద్భుతంగా, అభివృద్ధిని సాధించేదిగా, రైతాంగాన్ని ఆదుకునేదిగా ఉందని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. అలాగే రాజధాని హైదరాబాద్ అభివృద్ధిపై ఇంతగా గతంలో ఎవరు కూడా దృష్టి పెట్టలేదని అన్నారు. అయితే బీఆర్ఎస్ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై హస్తం నేతలు మండిపడుతున్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో హైదరాబాద్‌కు ఎన్ని నిధులు ఇచ్చారంటూ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం నాడు గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ నిన్న కాంగ్రెస్ సర్కార్ ప్రజా బడ్జెట్ ప్రవేశపెట్టిందని అన్నారు. బడ్జెట్ లోహైదరాబాద్‌కు భారీ నిధులు కేటాయించారన్నారు. హైదరాబాద్ సేఫ్‌గా ఉండాలని కోరుతూ నిధులు ఇచ్చారని తెలిపారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీలే, వాటర్ బోర్డు, మెట్రోలకు, హైడ్రాకు నిధులు ఇచ్చారని తెలిపారు. వ్యూహాత్మకంగానే జంటనగరాల అభివృద్ధికి నిధులు ఇచ్చారని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో వర్షాలు వస్తే కేసీఆర్ హయాంలో ఫామ్ హౌస్‌లో కూర్చొని మొసలి కన్నీరు పెట్టారని విమర్శించారు. పిట్ట కథలు చెప్పడంలో కేసీఆర్ దిట్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి దగ్గరలో బడ్జెట్ ఉందన్నారు. కేసీఆర్ హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్లు చేస్తా, మూసి నదిలో ఈతకొట్టేలా చేస్తా అని గప్పాలు కొట్టిండు అని అన్నారు. ఓల్డ్ సిటీ లో మౌలిక వసతులు లేవని తెలిపారు. మెట్రో విస్తరణకు నిధులు ఇచ్చారన్నారు. రూరల్ ప్రాంతంతో పాటు రాజధాని హైదరాబాద్ కోసం భారీగా నిధులు కేటాయించారని చెప్పారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ చదువుతుంటే కేసీఆర్ బయటికొచ్చి విమర్శలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో హైదరాబాద్ చుట్టుపక్కల భూములు అమ్మడంపైనే, అప్పులు చేయడంపైనే ఫోకస్ చేశారన్నారు. ఎవరైనా భూములు అమ్మాలన్నా, అప్పులు చేయాలన్నా ఆయన వద్ద నేర్చుకోండని ఎద్దేవా చేశారు. పత్తాలు ఆడడం మాకు రావు, బీఆర్ఎస్.. బీజేపీ వాళ్ళకే వస్తాయ్ అంటూ జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్‌పై గట్టిగానే విరుచుకుపడ్డారు. కేసీఆర్‌ను ప్రజలు చీల్చి చండాడితేనే ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవక ఏడు సీట్లలో డిపాజిట్ కోల్పోయారని వ్యాఖ్యలు చేశారు.ఎనిమిది నెలలు ఇంట్లో ఉండి మధ్యలో రెండుసార్లు అసెంబ్లీ నడిచినా రాలేదని అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రానికి వ్యవసాయ రంగానికి 72 వేల కోట్లు కాంగ్రెస్ కేటాయించిందని చెప్పుకొచ్చారు. నువ్వు ఏనాడైనా పెట్టావా కేసీఆర్ అంటూ ప్రశ్నించారు.

# తెలంగాణ యువతకు అండగా ప్రభుత్వం

ముందుకు వచ్చిన మీ అందరినీ అభినందిస్తున్నానని రేవంత్ అన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ముందుకు వెళుతోందన్నారు. అందులో భాగంగానే విద్య, వ్యవసాయానికి బడ్జెట్ లో అత్యధిక నిధులు కేటాయించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా విద్య, వైద్యానికి బడ్జెట్ లో ప్రాధాన్యతనిచ్చామని పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖు జీతం అందించి ఉద్యోగులకు ప్రభుత్వం పై విశ్వాసం కల్పించామని రేవంత్ తెలిపారు. 90 రోజుల్లో మరో 30 వేల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది తిరగకముందే 60 వేలకు పైగా ఉద్యోగాలు అందించి నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పిస్తున్నామ న్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ ముందుకెళతామన్నారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఒక సూచన చేశారు. వారికి ఏవైనా సమస్యలు ఉంటే మంత్రులు, ఎమ్మెల్యేలకు విన్నవించాలని రేవంత్ తెలిపారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు మీ రేవంతన్నగా మీకు ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో తెలంగాణ ఫైర్ సర్వీసెస్ అండ్ సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో ఫైర్‌మెన్ పాసింగ్ అవుట్ పరేడ్ కు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



## ఉపాధ్యాయులను భర్తీ చేయించాలని ఎమ్మెల్యేకి వినతి పత్రం

తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్:మండలం లోని తమ్మడపల్లి జి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సరిపడ ఉపాధ్యాయులను భర్తీ చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి %డ% స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలుసుకుని వినతి పత్రాన్ని అందజేశారు.వినతి పత్రంలో ప్రస్తుతం పాఠశాలలో 100మంది విద్యార్థులు చందువుతుండగా పీజీ హెచ్ఎం ప్రమోషన్ ద్వారా కోరుకొని రాలేదని, అలాగే పి .ఈ. టీ పోస్ట్ ను పి.డి గాఅప్ గ్రేడ్ చేసి భర్తీ చేయలేదని, అలాగే ఎస్ ఏ మ్యాథ్స్ టీచర్ ను ఇంచార్జి హెచ్ఎం గా వేయడం వలన విద్యార్థులకు మ్యాథ్స్ బోధనకు సమయం సరిపడడం లేదని, కావున మ్యాథ్స్ టీచర్ ను నియమించాలని పేర్కొన్నారు. ఇట్టి విషయంలో సానుకూలంగా స్పందించిన కడియం శ్రీహరి వెంటనే ఉపాధ్యాయులను భర్తీ చేయడం కోసం అడిషనల్ కలెక్టర్ కి వివరించి వెంటనే సమస్య పరిష్కారం చేయాలని కోరడం జరిగింది. సమస్య పరిష్కారం కోసం వెంటనే స్పందించిన కడియం శ్రీహరికి విద్యార్థుల తల్లిదండ్రులు దన్యవాదాలు తెలియజేశారు. కడియం శ్రీహరి గారిని కల్సిన వారిలో గుండేబోయిన సతీష్, చిలువేరు నగేష్, కొంతం యాదగిరి, పులిగిల్ల నాగరాజు, గాదె ఉపేందర్, నాయిని రామస్వామి, శాగ రాజు, వేల్పుల రాములు, ఎండి మహీమూద్ ఉన్నారు.




## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

### -అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రిన్సిపాళ్ళతో, అదనపు కలెక్టర్ విద్యాలయాల నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 14 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు ఉండగా, ఇందులో 4775 మంది విద్యానభ్యసిస్తూ, వసతి పొందుతున్నారన్నారు. విద్యాలయాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు వుండరాదన్నారు. విద్యాలయాల లోపల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందజేయాలన్నారు. ప్రిన్సిపాళ్లు తమ జాబ్ చార్ట్ ప్రకారం నడుచుకోవాలని, బాలికలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు షెడ్యూల్ ప్రకారం విద్యాలయాల తనిఖీలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కేజీబివి జిసిడివో భూలక్ష్మి, కెజిబివి ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సైలు గా పదోన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లోని వివిధ పోలీస్ స్టేషన్లలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై) గా భాధ్యతలు నిర్వహిస్తూ....ఎస్సైలుగా పదోన్నతి పొందిన సిహెచ్. లింగయ్య, ఆర్. వెంకట రమణ, డి.బాలస్వామినాథం, ఎం. రామలింగా రెడ్డి లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు పాల్గొన్నారు.

# సైనికుల త్యాగాలను వారి సేవలను మనసులో ఉంచుకోవాలి

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్








ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలని, వారి సేవలను మనసులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఫ్రీడం పార్క్ లో చేపట్టిన కార్గిల్ విజయ్ దివస్ లో కలెక్టర్ పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం ఎలా వచ్చిందో మర్చిపోతున్నామని, ఆనాడు 1877 లో సైన్యంలోని భారతీయులు, మనం బ్రిటిష్ వాళ్ళతో వుండం, మన దేశం తెచుకుంటాం అనే కీలక నిర్ణయం తీసుకోవడంతో మనకు 1947 లో స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ సమయంలో సైన్యం లేకుంటే స్వాతంత్ర్యానికి ఇంకో 10-15 సంవత్సరాలు పట్టేదని అన్నారు. మనం ప్రశాంతంగా ఉండి, అభివృద్ధి పథంలో వెళుతున్నామంటే, సరిహద్దులో మన హద్దుల్ని కాపాడే సైనికుల వల్లే నని ఆయన తెలిపారు. కుటుంబాలకు దూరంగా, మనకోసం హద్దుల్లో చలికి, ఎండకి లెక్కచేయక కాపలాకాస్తున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. భారత దేశ సరిహద్దులో 25 సంవత్సరాల క్రితం మన సైన్యం అధికారులు, జవాన్లు ప్రాణాలకు తెగించి పోరాడి, ప్రాణాలు సైతం పోగొట్టుకొని దేశానికి కార్గిల్ యుద్ధ విహాయాన్ని అందించారని, కార్గిల్ విజయ్ దివస్ ఈ జూలై 26తో రజతోత్సవం జరుపుకుంటుందని ఆయన అన్నారు. మాజీ సైనికులు, సైనికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్, ఎన్సిసి లెఫ్టినెంట్ కల్నల్ నవీన్ యాదవ్,స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు సుబేదార్ మేజర్ మహబూబ్ సుభాని, జనరల్ సెక్రటరీ పి. కృష్ణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ ఏ. సురేష్ బాబు, వింగ్ కమాండర్ సురేంద్ర, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల బారిన పడి పోగొట్టుకున్న 3.4 లక్షలు గంట వ్యవధిలో ఫ్రిజ్

### - పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లు గుర్తించిన గంటలో ఫిర్యాదు చేయడం వల్ల బాధితులకు మరింత వేగంగా మేలు జరుగుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఇటీవల కాలంలో రోజుకో రకం సైబర్ మోసాలు వెలుగు చూస్తున్నాయని, సులభంగా డబ్బు సంపాదించేందుకు కొందరు కేటుగాళ్లు మోసాల బాట పట్టి మాయమాటలతో అమాయకులను నమ్మంచి అందిన కాడికి దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రధానంగా ఆన్లైన్లో అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకోవటం కన్నా.. అప్రమత్తంగా ఉండటం ముఖ్యమని పెర్కొన్నారు. ఇటీవల నగరానికి చెందిన ఓ యువతి కి చెందిన ఇంస్టాగ్రామ్, వాట్సప్, టెలిగ్రామ్ అప్లికేషన్స్ లో వచ్చిన లింక్ ను క్లీక్ చేయడంతో రోజు వారిగా మూడు నుండి నాలుగు వేల రూపాయలు ఆదాయం వస్తుందని వచ్చిన మెసేజ్ నమ్మి విడతల వారిగా రూ. 3,43,000/- రూపాయలు పోగొట్టుకున్నారని, అయినప్పటికీ వేంటానే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయడంతో సైబర్ నేరగాళ్ల బ్యాంక్ ఖాతాలకు వెళ్లకుండా ఫ్రిజ్ చేయడం జరిగిందన్నారు. అనాధికార ఇన్వెస్ట్మెంట్ పోర్టల్, గిఫ్ట్లు, కేవైసీ అప్డేట్, క్యాష్ బ్యాక్ ఆఫర్లు,స్కీములు,లోన్లు, జాబ్, వీసా, లాటరీల పేరుతో సైబర్ నేరస్తుల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటే మరో ఆలోచన లేకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్?కు ఫోన్ చేసి వివరాలు చెప్పిన లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ / పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లయితే పోగొట్టుకున్న డబ్బులు తిరిగి వచ్చే అవకాశాలు ఎక్కువ శాతం ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా తెలియని నంబర్ల నుంచి మెసేజ్లు, కాల్స్ వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని ఇంటర్నేషనల్ కాల్స్ లిఫ్ట్ చేయవద్దని, కొందరు కేటుగాళు విదేశీ కోడ్ నంబర్ల ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి కాల్స్ పట్ల అలర్ట్గా ఉండాలని తెలిపారు. మెసేజ్లు, స్పామ్ కాల్స్ వస్తే వెంటనే బ్లాక్ చేయాలని సూచించారు.



## నూతన ఎస్సైని కలసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల : దేవరుప్పుల మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సృజన్ కుమార్ ను దేవరుప్పుల మండల పోలీస్ స్టేషన్ లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి స్వాగతం పలికిన దేవరుప్పుల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సైని వారిని కలిసిన వారిలో మండల పార్టీ నాయకులు పులిగిల్ల వెంకన్న,నీలారపు వెంకన్న,సోషల్ మీడియా లోడాంగి అశోక్,ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేశ్,ఉప్పుల ఐలయ్య,తోటకూరి యాదయ్య,రామచంద్రు నాయక్,జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మాసంపల్లి సాత్విక్,తదితరులు.




## నూతన ఎస్సైని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల: దేవరుప్పుల మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సృజన్ కుమార్ ను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.వారి వెంట బిఆర్ఎస్ నాయకులు గేమా నాయక్,దేవా నాయక్,దశరథ,యాదగిరి, అబ్బసాయిలు తదితరులున్నారు.




## ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత

మక్తల్, తెలంగాణ ముచ్చట్లు: రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని, పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి ఉంచారని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ,మొత్తం ఏడు మండలాలకుగానూ 147 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద దాదాపు 38 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. మక్తల్ ,మాగనూరు, క్రిష్ణ మండలాలకు చెందిన చెక్కులను మక్తల్ లో, ఉట్కూర్ లో ఆ మండలానికి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఉస్మానియా, గాంధీ, నిమ్స్ ఆస్పత్రిలలో అత్యాధునిక వైద్యం పూర్తి ఉచితంగా ఎల్ వోసీ రూపంలో పొందవచ్చని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ వోసీ లకు సంబంధించిన వాటికోసం ప్రత్యేకంగా అధికారి తిమ్మప్పను నియమించామని, నియోజకవర్గ ప్రజలు నేరుగా ఆ అధికారిని సంప్రదించాలని సూచించారు. త్వరలో మక్తల్ లో 150 పడకల ఆసుపత్రి పనులు ప్రారంభించి, వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు గడ్డంపల్లి హనుమంతు, మండల అధ్యక్షుడు గణేశ్ కుమార్, కోళ్ళ వెంకటేష్, ఆనంద్ గౌడ్, బోయ రవికుమార్, శివరాం రెడ్డి, కావలి తాయప్ప, వల్లంపల్లి లక్ష్మణ్, కున్ని నాగేందర్, కట్టా వెంకటేష్, నాగరాజ్, కావలి రాజేందర్, చందాపూర్ వెంకట్రాములు, ఓబ్లేశ్,అనుగొండ రమేష్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పల్లా సుందర్ రాంరెడ్డి

**తెలంగాణ ముచ్చట్లు, దేవరుప్పుల :** దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకుడు రాపాక రోషాలు తండ్రి రాపాక బిక్షపతి గుండెపోటుతో మరణించగా శుక్రవారం విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి వారి ఇంటికి వెళ్ళి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్ గౌడ్,నియోజవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు,గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకపోతుల నరసింహ గౌడ్,కొడకండ్ల మార్కెట్ కమిటీ సభ్యులు కూతాటి నర్సింహులు,మండల యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కత్తుల సోమిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి,మాజీ సర్పంచులు గోపాల్ దాస్ మల్లేష్,రచ్చ ఎల్లప్ప,రైతు కోఆర్డినేటర్ దాసగని బిక్షపతి,వడ్లకొండ పద్మయ్య గౌడ్,పార్టీ ప్రధాన కార్యదర్శి వేడరాజు,కొమ్ము రామచందర్,కొండ పరశురాం రెడ్డి,మేడ స్వామి,రాపాక యాదగిరి,మేడ రాములు,మేడ మల్లేష్,రాపాక నరసయ్య,రాపాక ప్రభాకర్,రాపాక సురేందర్,మేడ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వజ్ఞ విద్యార్థినికి "నాట్యమయూరి"





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్ లో ఈ నెల 24 న రవీంద్ర భారతి లో" నృత్యమాల నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ" వారు తెలంగాణ బోనాల సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి నాట్య పోటీలలో పాల్గొని నాట్య మయూరి గ నిలిచినా మా సర్వజ్ఞ విద్యార్థిని పి. యోగ్నశ్రీ ని సర్వజ్ఞ పాఠశాల యాజమాన్యం అభినందించారు.

రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కళాకారులతో పోటీపడి సర్వజ్ఞ విద్యార్థిని అత్యుత్తమ పురస్కారాన్ని కైవసం చేసుకున్నది. సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు ఈ రంగంలోనే కాక చెస్, టేబుల్ టెన్నిస్, చిత్రలేఖనం, ఒలింపియాడ్ పోటీలలో గొప్ప ప్రతిభను కనబరచి మా సర్వజ్ఞ విద్యాసంస్థ యొక్క గౌరవాన్ని పెంపొందించారు. ఇలాంటి కళలను ప్రోత్సహించడంలో సర్వజ్ఞ ఎప్పుడు ముందంజలో ఉంటుంది. కేవలం చదువుకే పరిమితం కాకుండా అన్ని రంగాలలో సర్వజ్ఞ విద్యార్థులు వారి ప్రతిభను కనబరచాలని, అందుకు తగిన ప్రోత్సాహాన్ని అందిస్తూ విద్యార్థుల పురోగతికి పాఠశాల యాజమాన్యం ఎప్పుడు తోడ్పడుతుంది. ఈ సందర్భంగా సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ ఆర్వీ. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని ఇంత అద్భుతమైన ప్రతిభను కనబరిచినందుకు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. సర్వజ్ఞ పాఠశాల ఖమ్మం విడిఒస్ కాలనీ నందు అత్యంత సౌకర్యంగా, ఎ.సి గదులతో ఎంతో అనుభవం కలిగిన అధ్యాపకులతో తరగతులను నిర్వహిస్తూ తక్కువమంది విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిస్తూ అన్నింటా సర్వజ్ఞ తనకు తానే సాటి అని నిరూపించుకుంటుంది. ఈ సందర్భంగా డైరెక్టర్స్ ఆర్వీ. నాగేంద్ర కుమార్, నీలిమా, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు తోటి విద్యార్థులు యోగ్నశ్రీ ని అభినందించారు. మున్ముందు మరెన్నో విజయాలను సాధించాలని యోగ్నశ్రీ ని ఆశీర్వదించారు.



# భారత వీర సైనికులకు సెల్యూట్

## -కాంటెస్టేడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** నేడు వనపర్తి పట్టణం లో వనపర్తి నియోజకవర్గ కాంటెస్టేడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ 1999 జులై 26 భారత్ జమ్మూ కాశ్మీర్ లోని కార్గిల్ ప్రాంతాని ఆక్రమించడానికి ప్రయత్ని%శీ%చిన పాకిస్తాన్ పై భారతసైన్యం చేసిన పోరాటం విజయం సాధించింది.పాక్ పై అలుపెరుగనిపోరాటం చేసి కార్గిల్ భూభాగాన్ని భారత్ ఆధీనం చేసుకున్న ఆపరేషన్ విజయ్ విజయవంతమై%శీ%దని సుమారు అరవై రోజుల పాటు రెండు దేశాల మధ్య భీకర యుద్ధం జరగ్గా చాలా వరకు సైనికులు ప్రాణాలు కోల్పోయారని సైనికుల దేశ భక్తి మన%శీ%దరికి సూర్తినిస్తు%శీ%దని కార్గిల్ విజయ్ దివాస్ శుభాకాంక్షలు తెలిపారు..


# కాళేశ్వరం వ్యయం అడ్డగోలుగా పెంచారు

- మేడిగడ్డ పంపింగ్‌తో భారీ నష్టం జరిగే ప్రమాదం
- పూర్తి స్థాయిలో రన్ చేస్తే కరెంటు బిల్లే రూ.10వేల కోట్లు
- కొట్టుకుపోతే భద్రాచలం సహా 44 గ్రామాలు మునక
- రూ.94 వేల కోట్ల ఖర్చుతో కేవలం 93 వేల ఎకరాల ఆయకట్టు
- చేసిన తప్పిదాలకు కెసిఆర్, కెటిఆర్‌లు క్షమాపణలు చెప్పాలి
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్



**హైదరాబాద్,జూలై26తెలంగాణ ముచ్చట్లు:** కమీషన్లకు కక్కుర్తిపడి కెసిఆర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిలిపేశారని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ.38,500 కోట్ల నుంచి రూ.80వేల కోట్లకు పెంచారని అన్నారు. కాగ్ లెక్కల ప్రకారం ఆ ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.1.47లక్షల కోట్లు కావాలి. కాళేశ్వరం ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువ. ప్రాజెక్టులోని అన్ని పంపులను పూర్తి స్థాయిలో రన్ చేస్తే కరెంటు బిల్లే రూ.10వేల కోట్లు అవుతుంది. ప్రాజెక్టు పూర్తయి అన్ని మోటార్లు రన్ చేస్తే ఈ వ్యయం ఇంకా పెరిగే అవకాశముంది. ఈ ప్రాజెక్టు కోసం అధిక వడ్డీతో రుణాలు తీసుకున్నారు. ఏడాదికి కాళేశ్వరంపై రూ.15వేలకోట్లు ఖర్చు చేయాల్సి వస్తుంది. దాదాపు రూ.94 వేల కోట్లు ఖర్చు చేస్తే కాళేశ్వరం కింద కేవలం 93 వేల ఎకరాలు మాత్రమే కొత్త ఆయకట్టు సాగులోకి వచ్చిందని అన్నారు. హైదరాబాద్ జలసౌధలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడిగడ్డపై కాంగ్రెస్ కుట్ర చేసిందని భారాస ఆరోపిస్తోంది. మేడిగడ్డ మొదలుపెట్టినప్పుడు, కూలినప్పుడు కూడా భారాస ప్రభుత్వమే అధికారంలో ఉంది. మేడిగడ్డలో పిల్లర్లు 6 అడుగులు లోపలికి కుంగాయి. నాసిరకంగా నిర్మించడం వల్లే బ్యారేజీ కుగిందని ఎన్డీఎస్ఏ స్పష్టం చేసింది. ఎన్డీఎస్ఏ నివేదికపైనా భారాస ఆరోపణలు చేస్తోంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీని కేంద్ర చట్టం ద్వారా ఏర్పాటు చేశారు. అక్టోబరు 21న బ్యారేజీ కుగింది.. మా ప్రభుత్వం ఏర్పడింది డిసెంబరులో. మేడిగడ్డ వద్ద ఎవరో బాంబులు పెట్టినట్టు ఎఫ్ఐఆర్ కూడా ÷ల్ చేశారు. బ్యారేజీ కుంగినా కేసీఆర్ నోరు మెదపలేదు. ఎన్డీఎస్ఏ సలహా, సూచనల మేరకే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ గేట్లు తెరిచాం. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రెండ్రోజుల్లో పంపింగ్ ప్రారంభిస్తాం. ఎల్లంపల్లి నుంచి పంపింగ్ మొదలుపెట్టి మిడ్ మానేరుకు నీటిని తరలిస్తామన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో పూర్తి సామర్థ్యంతో పంపింగ్ చేయాలని భారాస చెబుతోంది. ఏదైనా ప్రమాదం జరిగితే మేడిగడ్డ సమీపంలోని 44 గ్రామాలు కొట్టుకుపోతాయి. భద్రాచలం కూడా పూర్తిగా కొట్టుకుపోతుంది. మేడిగడ్డ కుంగినప్పుడు భారాస ప్రభుత్వమే నీళ్లను కిందకు వదిలింది. ఇప్పుడేమో మేడిగడ్డ నుంచి నీళ్లు పంపింగ్ చేయాలని కోరుతోంది. డీపీఆర్‌లోని అంశాలను గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదు. సెంట్రల్ డిజైన్ సంస్థ ప్రకారం నిర్మాణం జరగలేదు. ఒక వ్యక్తి ఆలోచనల ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. స్వతంత్ర భారత చరిత్రలో ఇంత ఘోర తప్పిదం ఎవరూ చేసి ఉండరని, అందుకు ప్రజలకు కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో భారాస నేతలు విహార యాత్ర చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం అధిక వడ్డీతో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రుణాలు తీసుకున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రాజెక్ట్‌ల విషయంలో గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పెద్ద మాటల యుద్ధమే నడుస్తోంది.

ఓ వైపు మీడియా ముందుకొచ్చి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే.. ఇందుకు కౌంటర్‌గా మంత్రులు మీడియా, సోషల్ మీడియా వేదికగా ఓ రేంజ్‌లో ఇచ్చిపడేస్తున్నారు. తాజాగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై శుక్రవారం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాళేశ్వరం వ్యయం రూ.38,500 కోట్ల నుంచి రూ.80 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. కాగ్ ప్రకారం కాళేశ్వరం పూర్తి కావాలంటే రూ.1.47 లక్షల కోట్లు కావాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ కూడా చాలా ఎక్కువని తెలిపారు. 93 వేల ఎకరాల ఆయకట్టు కోసం రూ.94 వేల కోట్లు ఖర్చే చేశారని అన్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇరిగేషన్‌కు రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ఎక్కువ ఖర్చయితే.. ఎక్కువ కమిషన్లు వస్తాయని ఇలా చేశారని విమర్శించారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును నిలిపేశారని మంత్రి ఉత్తమ్ ఫైర్ అయ్యారు. అక్టోబర్ 21వ తేదీన బ్యారేజీ కుంగిందని.. .కాంగ్రెస్ డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. మేడిగడ్డ దగ్గర ఎవరో బాంబులు పెట్టినట్లు కేసు ఫైల్ చేశారని చెప్పారు. బ్యారేజీ కుంగినా మాజీ సీఎం కేసీఆర్ నోరు మెదపలేదని మండిపడ్డారు. ఎన్డీఎస్ఏ సలహా మేరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గేట్లు తెరిచామని వివరించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గత ప్రభుత్వమే నీళ్లను వదిలిందని తెలిపారు. డీపీఆర్‌లోని అంశాలను గత కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. తప్పులు చేసినందుకు ప్రజలకు బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.



# బాధితుడికి ఎల్.ఓ.సి అందజేసిన ఎమ్మెల్యే కడియం

## నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి:ఎమ్మెల్యే

**తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్:** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అన్నారు. హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం మండలం లోని ముగ్దుమ్ తండాకు చెందిన బానోత్ గన్యకు 50వేల రూపాయల ఎల్ఓసి చెక్కును ఎమ్మెల్యే కడియం అందజేశారు.

ఈ కార్యక్రమంలో జఫర్గడ్ పిఏసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ %ఃa% కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జరి రాజు, పార్టీ నాయకులు గాదేపాక అయోధ్య, బొమ్మినేని పెద్దిరెడ్డి, గండి రమేశ్, సీనియర్ నాయకులు కాటం రాజిరెడ్డి, చిరబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కాళేశ్వరం విహారయాత్ర

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శ

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** బీఆర్ఎస్ లీడర్లంతా కాళేశ్వరం విహార యాత్రకు వెళ్లారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. కుంగిన పిల్లర్లు చూసి కేటీఆర్ మాట్లాడాలన్నారు. కాళేశ్వరం అప్పులకు కేసీఆరే బాధ్యుడన్నారు. 30 వేల కోట్ల ఖర్చు అయ్యే ప్రాజెక్టుకు లక్షా 20 వేల కోట్లు ఖర్చు చేశారని ఫైరయ్యారు. వాస్తవాలను కప్పి పుచ్చుకోవడానికే విహారయాత్రల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని చెప్పారు. చేసిన తప్పులకు శిక్ష తప్పదన్నారు జీవన్ రెడ్డి. ఇప్పటికైనా కేసీఆర్ వాస్తవాలు గ్రహించి..తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఇవాళ కాళేశ్వరం పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భాగంగా కన్నెపల్లి పంప్ హౌస్, మేడిగడ్డ ప్రాజెక్ట్ సందర్శించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా.. ఆగస్టు 2 లోపు కాళేశ్వరం పంపు హౌసులు ఆన్ చేసి ప్రాజెక్టులకు నీళ్లివ్వాలని ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. లేదంటే కేసీఆర్ ఆధ్వర్యంలో 50 వేల మందితో తామే పంపు హౌసులు ఆన్ చేస్తామని హెచ్చరించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు



## ఆషాడమాస ఆడపడుచుల గోరింటాకు సంబరాల్లో పాల్గొన్న మేయర్ లతా ప్రేమ్ గౌడ్

**రాజేంద్రనగర్,తెలంగాణ ముచ్చట్లు :** ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ పరిధిలోని మహంకాళి అమ్మవారి ఆలయంలో మహిళలందరూ కలిసి సామూహికంగా గోరింటాకు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ మేయర్ లతా ప్రేమ్ గౌడ్ పాల్గొన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో గోరింటాకు మహిళలు పెట్టుకోవడం ఆనవాయిత అన్నారు. మహిళలతో అమ్మవారి పూజలు నిర్వహించి సామూహిక గోరింటాకు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు కాలనీవాసులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : కౌన్సిలర్ కీర్తన



**తుర్కయంజాల్, తెలంగాణ ముచ్చట్లు :** మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని రక్షించాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ పుల్ల గుర్రం కీర్తన విజయానంద రెడ్డి కోరారు. మున్సిపల్ పరిధిలోని 12వ వార్డువింటేజీ హెూమ్స్ లో వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రజలందరూ తమ వంతుగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అనంతరం ఇంటింటికి మొక్కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ రాకేష్,కాలనీ అధ్యక్షులు శ్రీకాంత్,మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.




## కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో త్రాగునీరు సరఫరా, వైద్య శిబిరాలు

### జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

**కుక్కునూరు, తెలంగాణ ముచ్చట్లు :** వరద ముంపు గ్రామాలలో సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రధానంగా దృష్టి సారించారు. . వరద సహాయ కార్యక్రమాలలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వరద సహాయక చర్యల పర్యవేక్షణకు నియమించిన మండల, గ్రామ ప్రత్యేక అధికారులు కుక్కునూరు, వేలేరుపాడు మండలంలోని వరద నీరు కారణంగా రహదారి సౌకర్యం దెబ్బతిన్న ప్రతీ గ్రామానికి వెళ్లి ప్రతీ కుటుంబానికి ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. మేడేపల్లి, కోయమాధవరం, దాచారం గ్రామాల ప్రజలకు ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు అందిస్తున్నారు. అంతేకాక ఆయా గ్రామంలో పారిశుధ్యం ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. డ్రైన్లలో మురుగు, రోడ్లపై చెత్తను తొలగిస్తున్నారు. దోమలు ప్రబలకుండా ఫాగ్గింగ్ చేస్తున్నారు. బొల్లాపల్లి, కొయిదా, నార్లవారం, పడమటిమెట్ట, అరవపల్లె, దామచర్ల , మర్రిపాడు, కుక్కునూరు గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారు. తమ సహాయక కార్యక్రమాలపై ప్రత్యేకంగా శ్రద్ద తీసుకుంటున్న కలెక్టర్ వెట్రిసెల్వి కి ఆయా గ్రామాల ప్రజలు తమ కృత్ఞతలు తెలియజేస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ ప్రజాసంక్షేమ ప్రజారంజకం, వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం

### - రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2024 - 25 వార్షిక బడ్జెట్ ప్రజాసంక్షేమంగా, ప్రజారంజకంగా ఉందని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం కొత్వాల మాట్లాడుతూ ఈ బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి 73 వేల కోట్లతో అధిక ప్రాధాన్యతనిచ్చారని, గ్రామీణాభివృద్ధికి సుమారు 30 వేల కోట్లు, బిసి సంక్షేమానికి 9 వేల కోట్లు, షెడ్యూల్ సంక్షేమానికి 33 వేల కోట్లు, మైనారిటీ సంక్షేమానికి 3 వేల కోట్లు, షెడ్యూల్ తెగల సంక్షేమానికి 17 వేల కోట్లు ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం నూతనంగా ప్రవేశపెట్టి రాష్ట్రంలోని 63 లక్షల మంది మహిళలను పారిశ్రామికంగా, వ్యాపారపరంగా అభివృద్ధి చెందేట్లు బడ్జెట్ లో రూపాలకల్పన చేశారన్నారు. ఈ బడ్జెట్ తో రాష్ట్రంలోని పేద ప్రజలందరూ హర్షిస్తున్నారన్నారు. మహిళల సంక్షేమానికి, అన్ని కులాల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో అన్ని వర్గాల ప్రజలు హర్షాతిరేకాలు తెలుపుతున్నారని అన్నారు.

# గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి


### ఎస్ పి రోహిత్ రాజ్




**భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు :** భద్రాద్రి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు పోలీస్ శాఖతో పాటు జిల్లా ప్రజలు కూడా సమాచారం అందిన్నూ భాధ్యతగా వ్యవహారించాలని ఎస్పీ రోహిత్ రాజ్ శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. జిల్లాలో ఎవరైనా నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ, విక్రయిస్తున్నట్లు గానీ,సేవిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేసి,నిషేధిత గంజాయిని జిల్లాలో సమూలంగా నిర్మూలించేందుకు సహకరించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అలవాటుగా యువకులు గంజాయి సేవించే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని,అట్టి ప్రదేశాలలో నిషేధిత గంజాయిని సేవిస్తూ ఎవరైనా కనపడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు. నిషేధిత గంజాయి రవాణా,విక్రయం,వినియోగాలకు సంబంధించి సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేసారు. జిల్లాలో గంజాయిని నివారించడానికి ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్బంగా తెలియజేసారు. సమాచారం అందించాల్సిన ఫోన్ నంబర్లు, 8712682133, 8712682135.

# ఎర్రచందనం స్మగ్లర్లు ముగ్గురు అరెస్టు

### 7ఎర్రచందనం దుంగలతో పాటు కారు స్వాధీనం




**తెలంగాణ ముచ్చట్లు :** తిరుపతి సమీపంలోని శ్రీవారిమెట్టు వద్ద 7ఎర్రచందనం దుంగలతో పాటు కారును స్వాధీనం చేసుకోగా, ముగ్గరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచనల మేరకు ఆర్ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డికి చెందిన వై విశ్వనాథ్ టీమ్ గురువారం శ్రీవారిమెట్టు పార్కింగ్ నుంచి జూపార్కు వైపు కూంబింగ్ చేసుకుంటూ వెళుతుండగా, జూపార్క్ ప్రహరీ గోడ వద్ద కొందరు వ్యక్తులు కారులో ఎర్రచందనం దుంగలు పెడుతూండటాన్ని గమనించారు. దీంతో వారిని సమీపించే లోపు, టాస్క్ ఫోర్సు సిబ్బందిని చూసి ఆ వ్యక్తులు పారిపోయారు. కారులో ఎర్రచందనం దుంగలు నాలుగు ఉన్నాయి. వాటితో పాటు కారును స్వాధీనం చేసుకుని, పారిపోయిన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. తిరుమల రెండవ ఘాట్ రోడ్డు 36వ కల్వర్టు వద్ద అనుమానిత ప్రాంతాలను తనిఖీ చేసుకుని వెళుతుండగా, అక్కడ ముగ్గరు అనుమానిత వ్యక్తులు కనిపించారు. వీరిని ప్రశ్నించగా, వీరిని జూపార్కు సమీపం నుంచి పారిపోయిన వ్యక్తులుగా గుర్తించారు. వీరిని అదుపులోకి తీసుకుని, సమీపంలో దాచి ఉంచిన మూడు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని తమిళనాడు తిరువన్నామలై జిల్లా జమునామత్తూరుకు చెందిన గోపి అయ్యాకన్ను (26), శివరాజ్ మాణిక్యం (39), గోవిందరాజ్ (32)లుగా గుర్తించారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించి, కేసు నమోదు చేశారు. సీఐ సురేష్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.




## పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


### - మంగమ్మ శివకుమార్

**తుర్క యంజాల్, తెలంగాణ ముచ్చట్లు :** ప్రతి ఒక్కరూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంగమ్మ శివకుమార్ 21 వ వార్డు పరిధిలోని ప్రతి ఇంటింటికి వెళ్లి వర్షాకాలంలో వచ్చే సీజన్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ రాకేష్, మున్సిపల్ సిబ్బంది,కాలనీవాసులు పాల్గొన్నారు



## దుర్గ రాశి వెంకన్న కు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన టైక్వాండో మాస్టర్ ఇనిగాల మొగిలి

**భద్రాద్రి, తెలంగాణ ముచ్చట్లు :** భద్రాద్రి జిల్లా లోని చుంచుపల్లి మండలంలో గురువారం ఎక్స్ ఎంపీటీసీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దుర్గరాశి వెంకన్నను ట్రక్వాండో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ ఇనిగాల మొగిలి, తెలంగాణ ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు దుంద్ర రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం తో సన్మానించారు. అనంతరం మాస్టర్ మొగిలి, దుంద్రరమేష్ మాట్లాడుతూ దుర్గరాసి వెంకన్న సిపిఐ పార్టీకి 30 ఏళ్ల నుండి ఎనలేని సేవలు చేసి నిరంతరం ప్రజల బాగోగులకు శ్రేయోభిలాషిగా ఉంటూ పార్టీని ముందుకు నడిపిస్తున్నాడని కొనియాడుతూ వెంకన్న నిండు నూరేళ్ల పుట్టినరోజు వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.





## పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి జినుకుంట్ల భాస్కర్ ఆర్థిక సహాయం

### -ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు

**తలకొండపల్లి, తెలంగాణ ముచ్చట్లు :** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం గట్టుఇప్పలపల్లి గ్రామంలోని పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జినుకుంట్ల భాస్కర్ తన వంతు సహాయం అంటూ (20,000) ఇరువై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పోచమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.హుస్సేన్ దైవానందం.కృష్ణయ్య. నరసింహ.అంజయ్య. జాను మాధవులు,దాసు .బాలస్వామి ముత్యాలు,రాములు .చంద్రయ్య అంజయ్య. జీవ. రమేష్ తదితరులు.

# మేమూ ఇబ్బందులు పడుతున్నాం

## - పరదాలు ఇచ్చి ఆదుకోండి
## - అంబేద్కర్ కాలనీ వాసులు వేడుకోలు



**చింతూరు, తెలంగాణ ముచ్చట్లు :** మేమూ ఇబ్బందులు పడుతున్నాం,పరదాలు ఇచ్చి ఆదుకోవాలని అంబేద్కర్ కాలనీ వాసులు రంపచోడవరం, సబ్ కలెక్టర్ శ్రీ ఎస్.ప్రశాంత్ కుమార్ (ఐ.ఏ.ఎస్)కి తమఆవేదన వ్యక్తం చేశారు. గత 2022, 2023 సంవత్సరంలో వరదల వచ్చి,నా! నా!ఇబ్బందులు ఎదుర్కొన్నామని,వర్షానికి తడిచి ముద్దైనా కనీసం కనికరం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తంచేశారు.ఇక్కడ 60 కుటుంబాలు నివసిస్తున్నాయని భద్రాచలంలో 54 అడుగులు రీడింగ్ చూపిస్తే!ఈ అంబేద్కర్ కాలనీలో ఉన్నటువంటి ఇళ్లల్లోకి వరదవచ్చి చేరుతున్నది.బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నామని కనీసం అధికారులు కన్నెత్తి కూడా చూడడంలేదని విచారం వ్యక్తం చేశారు.మేము పునరావాస కేంద్రాలకు వెళ్లి! అక్కడ పాకలు వేసుకోవడానికి మాకు పరదాలు లేక చాలా ఇబ్బందులు పడ్డ సందర్భాలు,అనేకం ఉన్నాయని వారు గుర్తుచేశారు.గోదావరి,వరద తాకిడికి గురవుతున్నా! అనేకమార్లు విన్నవించుకున్న మాకు ఎటువంటి పరదాలు ఇవ్వలేదని మేము ఏలా గుడిసెలు వేసుకోవాలని వారు ప్రశ్నించారు. కనీసం"పాకలు" వేసుకోవడానికి పరదాలు ఇవ్వాలని సబ్ కలెక్టర్ ఎస్ ప్రశాంత్ కుమార్(ఐ.ఏ.ఎస్)ని గ్రామస్తులు కలిసి మెమొరాండం ద్వారా వారికి తెలియజేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఎడ్ల కల్పనరావు , ఎడ్ల శ్రీరామమూర్తి,బండి మహేష్, చిరుమాళ్ళ కుమార్ స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోదావరి వరద బాధితులను ప్రభుత్వం అన్నీ విధాలుగా ఆదుకోవాలి

## వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ డిమాండ్



**చింతూరు, తెలంగాణ ముచ్చట్లు :** విలీన మండలాల్లోశబరి, గోదావరి, వరదలు వచ్చి మండల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వంవారిని అన్నీవిధాలుగా ఆదుకోవాలని, వై.ఎస్.ఆర్,కాంగ్రెస్ పార్టీమండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, ఎస్.సి. సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, శుక్రవారం, మండలం నాయకులు రేఖపల్లి సచివాలయం పక్కన ఏర్పాటు చేసిన ఫ్లడ్ రిలీఫ్ సెంటర్ కి వెళ్లి బాధితులతోమాట్లాడటం జరిగినది. అనంతరం,నాటు పడవలపై వరద ప్రభావిత గ్రామలైన శ్రీరామగిరి,గుట్టలపై గుడరాలు వేసుకొని నివాసం ఉంటున్న వరద బాధితులను పరామర్శించారు.ఈసందర్భంగా మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు,మాట్లాడుతూ శ్రీరామగిరి గ్రామస్థులందరికి టార్ఫాలిన్ లు దోమతేరలు, నిత్యావసర సరుకులు, అందించాలని అలాగే వరరాచంద్రాపురం,మండలాన్ని వరదమండలంగా గుర్తించి,వరద బాధితులందరికి తక్షణ సహాయంగా 5000/- వేలు రూపాయలు,ప్రతీఇంటికి ఇవ్వాలని,వారు డిమాండ్ చేశారు. ముఖ్యంగా!ముంపుకు గురి అయ్యో గ్రామాలకు పోలవరం నష్టపరిహారం అందించి నిర్వసితులను ప్రభుత్వం ఆదుకోవాలని!వారుసూచించారు. ఈకార్యక్రమంలోఅరకుపార్లమెంట్ కార్యదర్శి,బొడ్డు సత్యనారాయణ, మండల వైస్ ప్రెసిడెంట్ చిక్కాల బాలకృష్ణ( బాలు)మండలం నాయకులు ముత్యాల గౌతమ్, చీమల కాంతారావు,రేవు బాలరాజు,మోడెం నరేష్,ముత్యాల శ్రీధర్,తదితరులుపాల్గొన్నారు.

# కష్టం ఎక్కడుంటే ఖాన్ అక్కడే ఉంటాడు

## మాజీ జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు



**వి.ఆర్.పురం, తెలంగాణ ముచ్చట్లు :** కష్టం ఎక్కడుంటే ఖాన్ అక్కడే ఉంటారని మాజీ జడ్పీ.టి.సి. ముత్యాల రామారావు,ఆశాభావం వ్యక్తం చేశారు.శుక్రవారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్,వరరాచంద్రాపురం,మండల పరిధిలోని వడ్డిగూడెం గ్రామానికి వెళ్లి ముంపు బాధితులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారికి ధైర్యాన్ని అందించారు.అప్రమత్తంగా ఉండాలని,అధికారులకు సహకరించాలని,పునరావాస కేంద్రాలకు వెళ్లాలని,గ్రామస్తులకు విన్నవించారు.ఇక్కడ ప్రతీ నిర్వాసితులకు సంబంధించిన వివరాలు అధిష్టానానికి తెలియజేస్తానని,తెలుగుదేశం ప్రభుత్వం,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఈ ప్రాంతంపై పూర్తి అవగాహాతో ఉన్నారని ఆయన తెలిపారు.ప్రతీ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వయంగా పరిశీలిస్తున్నారని,పోలవరం నిర్వాసితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రతీ వరద బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని,అందుకనుగుణంగా అధికారులు పనిచేస్తున్నారని ఆయన అన్నారు. మీకే అవసరం వచ్చినా జమాల్ ఖాన్,ఉన్నాడని మర్చిపోకండి ఏ అవసరం వచ్చినా వెంటనే మీ ముందుంటానని ఆయన హామీ ఇచ్చారు.ఈపర్యటనలో సి.ఐ, రామారావు, ఎస్సై నాగరాజు, నాయకులు రాజేంద్రప్రసాద్,వరద బాధితులు గ్రామస్తులు తదితరులు హాజరయ్యారు.

# ఆగస్టులోనే తెలంగాణ పంచాయతీ ఎన్నికలు?

## -రిజర్వేషన్లు యదాతథం -త్వరలో నోటిఫికేషన్?



పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే పాలనపై దృష్టి సారించారు సీఎం రేవంత్ రెడ్డి. అయితే రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయతీల గడువు ముగియడంతో ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. వాస్తవానికి జూన్‌లోనే ఎన్నికలు నిర్వహిస్తారని ప్రచారం జరిగిన ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదు.

**తెలంగాణలో మళ్లీ ఎన్నికల సమరానికి రంగం సిద్ధమైంది......**

పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే పాలనపై దృష్టి సారించారు సీఎం రేవంత్ రెడ్డి. అయితే తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఆగస్టులోనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లలనే యధాతథంగా ఉంచి ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నట్లు తెలుస్తోండగా దీనికి సంబంధించి త్వరలోనే అఫిషియల్ ప్రకటన రానున్నట్లు తెలుస్తోంది.

ఎందుకంటే ఆగస్టు 15తో రైతుల రుణమాఫీ ప్రక్రియ పూర్తి అవుతుంది కాబట్టి ఇది కలిసి వచ్చే అంశంగా భావిస్తున్నారు . దీనికి తోడు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయితే నాలుగేళ్లపాటు రాష్ట్రంలో ఏ ఎన్నికలూ ఉండవని భావిస్తున్నారు. అందుకే వీలైనం త్వరగా గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.అందుకే వీలైనంత త్వరగా పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. వాస్తవానికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి చట్టాన్ని చేశారు. సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు 10 సంవత్సరాలకు వర్తించేలా 2019 లో చట్టం చేయగా ఈసారి కూడా ఇవే రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 13 వేలకు పైగా గ్రామా పంచాయతీలున్నాయి. ప్రతీ ఏడాది మాదిరిగానే ఈసారి బ్యాలెట్ పద్దతిలోనే ఎన్నికలు జరగనున్నాయి

# ఉమ్మడి జిల్లా రైతాంగానికి జీవితాంతం రుణపడి వుంటా

## - రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల
## - కొత్వాలకు పాల్వంచ సొసైటీ పాలకవర్గం ఘనంగా సన్మానం



**భద్రాద్రి, తెలంగాణ ముచ్చట్లు :** ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల రైతులకు, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు, పాల్వంచ సొసైటీ సభ్యులకు తన జీవితాంతం రుణపడి వుంటానని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ గా నియామకం అనంతరం శుక్రవారం పాల్వంచలోని సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ పాలకవర్గం సభ్యులు, డిసిసిబి బ్యాంకు సిబ్బంది కొత్వాల ను ఘనంగా సన్మానించారు. సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు కొత్వాలను శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తానూ పాల్వంచ సొసైటీ అధ్యక్షునిగా గత 18 సంవత్సరాలుగా కొనసాగుతున్నానని, సొసైటీ కి మూడు సార్లు అధ్యక్షునిగా ఎన్నికయ్యానని అన్నారు. ఖమ్మం డిసిసిబిడైరెక్టర్ గా, ఇప్పుడు డీసీఎంఎస్ చైర్మన్ గా, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ గా కొనసాగుతున్నాని తెలిపారు. పాల్వంచ సొసైటీ ని తెలంగాణా రాష్ట్రంలోనే ద్వితీయ ఉత్తమ సొసైటీ గా నిలిపి అవార్డు పొందామని అన్నారు. తానూ జిల్లా ఉత్తమ సొసైటీ అధ్యక్షునిగా కూడా ఎంపిక అయ్యానన్నారు. పదవులు తనకు రావడానికి ఉమ్మడి జిల్లాలోని రైతులు సంపూర్ణ మద్దతు వలనే సాధ్యం అయ్యిందన్నారు. తాను రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ గా నియమితులు కావడానికి సహకరించిన ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లకు కొత్వాల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డీసీసీబీ బ్యాంకు మేనేజర్ ఎ. స్వప్న, సూపర్ వైజర్ వి. సురేష్, మండల వ్యవసాయ శాఖా అధికారి పి.శంభో శంకర్, సొసైటీ డైరెక్టర్లు బుడగం రామ్ మోహన్ రావు, కనగాల నారాయణరావు, జరబన సీతారాంబాబు, చౌగాని పాపారావు, సామా జనార్దన్ రెడ్డి, మైనేని వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి మధుసూదన్ రావు, బర్ల వెంకటరమణ, సీఈఓ జి. లక్ష్మి నారాయణ, సిబ్బంది సురేందర్ రెడ్డి, లక్ష్మి, శోభా రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీ.ఎల్. శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు

## -కడ్తాల్,అమన్గల్, తలకొండపల్లి మండలాల నుండి హాజరైన అభిమానూలు
## -వెల్జాల్ గ్రామంలో ప్రత్యేకంగా జన్మదిన వేడుకలు



**తలకొండపల్లి, తెలంగాణ ముచ్చట్లు :** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్, అమనగల్, తలకొండపల్లి మండల కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, తలకొండపల్లి మాజీ ఎంపిపి సీఎల్. శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.కడ్తాల్ మాజీ జడ్పిటీసీ దశరథ్ నాయక్ నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్,సింగల్ విండో చైర్మన్ వెంకటేష్ గుప్తా,మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ ,మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహారెడ్డి తో కలిసి శ్రీనివాస్ యాదవ్ కు కేకు కట్ చేశారు.అనంతరం మొక్కలు నాటారు.అదే విదంగా మైసిగండి మైసమ్మ ఆలయంలో శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం అమన్గల్, తలకొండపల్లి,వెల్జాల్ గ్రామంలో పార్టీలతో సంబంధం లేకుండా అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు, బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు,యువకులు,రాధాకృష్ణ యాదవ్ సంగం నాయకులు, దగడ్ యూత్ సభ్యులు, వందల మంది సమక్షంలో శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.వచ్చిన ప్రతి ఒక్కరికి అరుణాచల ఇన్ఫ్రా డెవలప్మెంట్ వెంచర్ల లో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.జన్మదిన వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికి శ్రీనివాస్ యాదవ్ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,బంధుమిత్రులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలి

## ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు : శుక్రవారం స్థానిక ఫ్రీడం పార్క్ లో చేపట్టిన కార్గిల్ విజయ్ దివస్ లో కలెక్టర్ పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం ఎలా వచ్చిందో మర్చిపోతున్నామని, ఆనాడు సైన్యంలోని భారతీయులు, మనం బ్రిటిష్ వాళ్ళతో వుండం, మన దేశం తెచ్చుకుంటాం అనే కీలక నిర్ణయం తీసుకోవడంతో మనకు 1947 లో స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ సమయంలో సైన్యం లేకుంటే స్వాతంత్ర్యానికి ఇంకో 10-15 సంవత్సరాలు పట్టేదని అన్నారు. మనం ప్రశాంతంగా ఉండి, అభివృద్ధి పథంలో వెళుతున్నామంటే, సరిహద్దులో మన హద్దుల్ని కాపాడే సైనికుల వల్లే నని ఆయన తెలిపారు. కుటుంబాలకు దూరంగా, మనకోసం హద్దుల్లో చలికి, ఎండకి లెక్కచేయక కాపలాకాస్తున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. భారత దేశ సరిహద్దులో 25 సంవత్సరాల క్రితం మన సైన్యం అధికారులు, జవాన్లు ప్రాణాలకు తెగించి పోరాడి, ప్రాణాలు సైతం పోగొట్టుకొని దేశానికి కార్గిల్ యుద్ధ విజయాన్ని అందించారని, కార్గిల్ విజయ్ దివస్ ఈ జూలై 26తో రజతోత్సవం జరుపుకుంటుందని ఆయన అన్నారు.

# స్టాక్ మార్కెట్లు యాప్ లు ద్వారా 50 లక్షలు నుంచి కోట్లు నష్ట పోతున్నారు

## - ఎవరైతే ఆన్లైన్ ద్వారా మోసపోతే గంటలోగా 1930 నంబర్ కు సమాచారం అందిస్తే పోయినా డబ్బును వెనక్కి తీసుకు రాగలం

## - సైబర్ క్రైమ్ సీఐ కే భవాని ప్రసాద్



విశాఖపట్నం, తెలంగాణ ముచ్చట్లు : విశాఖ వైజాగ్ లో సైబర్ క్రైమ్ రోల్ ప్రధానమైనది డేటింగ్ యాప్ లో పరిచయం అయ్యి పెళ్లి చేసు కుంటామని ఇలా అనేక కేసులు గత కొద్ది రోజులుగా నమోదు అవుతున్నాయి అందమైన అమ్మాయి ఫోటో పంపించగానే అబ్బాయిలు నమ్మి మోస పోతున్నారు మోసపోయిన అబ్బాయి నుంచి లక్షలు తీసు కుంటూ వాళ్ళను మోసం చేస్తున్నారు. కొత్త సీపీ ఆదేశాలు మేరకు ప్రస్తుతం నమోదు అవు తున్న కేసుల్లో స్పీడ్ పెంచడం పెంచి నిందితులను త్వరితగతిన పట్టు కోవడం జరుగుతుంది. పెద్ద వయసు ఉన్న వారికి కొత్త నెంబర్లతో న్యూడ్ వీడియో కాల్స్ అనేవి రావడం ఈ మధ్య కాలంలో కేసులు నమోదు అవుతున్నాయి అలాగే పెళ్లి చేసు కుంటామని నమ్మించి అందమైన అమ్మాయి ఫోటో పెట్టీ మోసాలు చేస్తున్నారు. అలాగే ఆన్లైన్ లో ఉండే డేటింగ్ యాప్స్ మాయలో పడి ఎక్కువగా యువత మోస పోతున్నారు అతి తక్కువ సమ యంలో డబ్బు సంపాదించాలనే ఇలాంటి మార్గాలు ఎంచు కుంటున్నారు ఎవరైనా సరే సైబర్ నేరగాళ్ల చేతిలో పడితే వెంటనే మమ్మల్ని సంప్రదించండి ఎక్కువగా వంద శాతంలో సుమారు 80 శాతం వరకు చైనీస్ వాళ్ళు చేసిన మోసాలు ఎక్కువగా చేస్తున్నారు ఈ మధ్య కాలంలో వాట్స్ ఆప్ కూడా హ్యాక్ లు అవుతున్నాయి స్టాక్ మార్కెట్లు యాప్ లు ద్వారా 50 లక్షలు నుంచి కోట్లు నష్ట పోతున్నారు ఎవరైతే ఆన్లైన్ ద్వారా మోసపోతే గంటలోగా 1930 నంబర్ కు సమాచారం అందిస్తే పోయినా డబ్బును వెనక్కి తీసుకు రాగలం సమయం ఎక్కువ అయితే గంటల్లో అనేక అకౌంట్ లోకి డబ్బు మారిపోతుంది చాలామంది వైజాగ్ లో బ్యాంక్ అకౌంట్స్ కూడా అమ్ము కుంటున్నారు. ఆ అకౌంట్ల నేరగాళ్లు అనేక నేరాలకు ఉపయోగిస్తారు ఉచితంగా ఆన్లైన్ లో సినిమాలు చూస్తున్నారు కానీ దాని వెనుక ఎంత నెట్వర్క్ ఉంటుందో మీరు తెలుసుకోవాలి ఇప్పటికీ నమోదు అవుతున్న కేసుల్లో కొంత డబ్బును కూడా వెనక్కి తీసుకురావడం జరుగుతుంది పిల్లలు చేతికి ఎక్కువగా ఫోన్లు ఇవ్వకూడదు వాళ్లకు తెలియకుండా డేటింగ్ యాప్ లోకి వెళ్లి ఆ అమ్మాయితో చాటింగ్ లు చేస్తున్నారు. ఫ్యామిలీ ఫోటోలు సోషల్ మీడియాలో పెట్టవద్దు అన్వాంటెడ్ యాప్ లను ఫోన్స్ లో ఇన్స్టాల్ చేయకూడదు మీకు తెలియని లింక్స్ ను కూడా ఓపెన్ చేయకూడదు తద్వారా దాని వాళ్ల ఫోన్లు కూడా హ్యాక్ అవు తున్నాయి సుమారు 100 కేసులు సైబర్ నేరగాళ్ల మాయలో మోస పోయామంటూ కేసులు నమోదు అవుతున్నాయి ఈ ఆన్లైన్ ద్వారా జరుగుతున్న మోసాలు అన్ని కూడా ఇతర దేశాలు నుంచి ఎక్కువగా జరుగుతున్నాయి.





# వరద సహాయ కార్యక్రమాలలో ఫిర్యాదులొస్తే అధికారులపై చర్యలు-జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

## - వేలేరుపాడు మండలంలో వరద సహాయక కార్యక్రమాలు స్వయంగా పరిశీలించిన కలెక్టర్

## - వీడియో కాల్ ద్వారా తూర్పుమెట్ట గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

కుక్కునూరు, తెలంగాణ ముచ్చట్లు : వరద బాధితులకు సహాయక కార్యక్రమాలు సక్రమంగా చేయాలనీ, ప్రజల నుండి ఫిర్యాదులొస్తే సంబంధిత సిబ్బంది చర్యలు ఎదుర్కోవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని పలు గ్రామంలో అమలు జరుగుతున్న వరద సహాయ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ శుక్రవారం స్వయంగా పరిశీలించారు. తిరుమలాపాలెం నకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి లు బోట్ ద్వారా వెళ్లి అక్కడ ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వరద ముంపు ప్రమాదం ఉన్న గ్రామాల ప్రజలు తప్పనిసరిగా సహాయక కేంద్రాలకు తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఏలూరు జిల్లాలో వరద సహాయక కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. ప్రతీ బాధిత కుటుంబానికి 5 కిలోల బియ్యం, కంది పప్పు, వంటనూనె, 5 రకాల కాయగూరలు అందించాలన్నారు. వరద పరిస్థితి తగ్గే వరకు బాధితులకు సహాయ కార్యక్రమాలు అమలు జరగాల్సిందేనన్నారు. త్రాగునీరు, నిత్యావసర సరుకుల పంపిణీలో ప్రజలనుండి ఎటువంటి ఫిర్యాదు అందినా సంబందిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. వరద సహాయ కార్యక్రమాల లో ఎటువంటి అలసత్వానికి, ఫిర్యాదులకు తావులేకుండా బాధితులందరికీ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రాంతాలలోని ప్రజలను వరద సహాయక కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సుద్దిగొంపు నుండి వరద కారణంగా రహదారి మార్గం ద్వారా వెళ్లేందుకు వీలులేని తూర్పుమెట్ట గ్రామ ప్రజలతో వీడియో కాల్ ద్వారా కలెక్టర్ పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అధికారులు తమకు అందించిన నిత్యావసర సరుకులు ఐపోయాయయని, మరల నిత్యావసర సరుకులు అందించాలని కోరారు. ఈ విషయం పై కలెక్టర్ స్పందిస్తూ తూర్పుమెట్ట గ్రామ ప్రజలకు వెంటనే 5 కిలోల బియ్యం, కంది పప్పు, వంటనూనె, 5 రకాల కాయగూరలు అందించాలని అధికారులను ఆదేశించారు. వరద సహాయక కేంద్రాలకు తరలించిన ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, పిల్లలకు పాలు అందించాలన్నారు. ఇళ్ళు పూర్తిగా దెబ్బతిన్న కుటుంబాలకు టార్పాలిన్లు అందించాలన్నారు. అనంతరం సుద్ది గొంపు, కన్నయ్యగుట్ట, దాచారం, తదితర గ్రామాలలో పర్యటించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సౌకర్యం పునరుద్దరించని గ్రామాలకు వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలని ట్రాన్స్కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, ఆర్డీఓ కె. అద్దయ్య , తహసీల్దార్ చిన్నారావు, కుక్కునూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి శ్రీనివాస్ రావు ఎంపీడీవో శ్రీహరి.వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# కుటుంబ పరముగా ఉద్యోగం పరముగా ఇతర ఏ సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచండి

## - నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్

## - విశాఖ నగరంలో గల న్యూ పోర్టు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు



విశాఖపట్నం, తెలంగాణ ముచ్చట్లు : శుక్రవారం న్యూ పోర్టు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడుతూ స్టేషన్ నందు అధి కారులు మరియు సిబ్బంది వారి పట్ల ప్రవర్తిస్తున్న తీరును స్వయముగా ఆరాతీశారు వారి సమస్యలను తెలుసుకొని పోలీస్ స్టేషన్ నుండి అవి పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు, అనంతరం స్టేషన్ మొత్తం నిశితంగా పరిశీలించిన సిపి స్టేషన్ ఆనుకొని ఉన్న ఖాళీ ప్రాంతాలను వ్యర్థాలతో నింప కుండా ఆయా ఖాళీ ప్రాంతాలను శుభ్రము చేయించి, మొక్కలు నాటాలని ఆదేశించారు స్టేషన్ లోపల మొత్తం పరిశీలించిన సిపి స్టేషన్ నందు సిబ్బంది పనితీరును స్వయంగా పరిశీలించారు స్టేషన్ తో పాటుగా మరుగుదొడ్లను ఎల్ల వేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ ఆదేశించారు స్టేషన్ నందు ఎల్ల వేళలా తగు సిబ్బంది అందు బాటులో ఉండాలనీ ఆదేశించారు పెండింగ్ కేసులు తక్షణం పరిష్క రించాలని తెలిపారు అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్‌గా ఉండాలని ఆదేశించారు సిబ్బందితో మాట్లాడు తూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుపమని అడిగారు. సిబ్బంది తెలిపిన కొన్ని సమస్యల ను తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు అదే విధముగా సిబ్బందికి కుటుంబ పరముగా ఉద్యోగం పరముగా ఇతర ఏ సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని తెలిపారు. అనంతరం స్టేషనుకు ఫిర్యాదులకు వచ్చే ఫిర్యాదు దారు లతో స్పందిస్తున్న తీరుతెలుసుకొని ఫిర్యాదు దారులకు మర్యాద ఇస్తూ వారి సమస్యలను కూర్చోబెట్టి వినాలని వాటిని పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరి ష్కారించాలని తెలిపారు. క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలోగల సీజ్ చేయబడిన వినియోగంలో లేని వాహనాలను పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు, స్టేషన్ లో పలు విభాగాలలో పని చేస్తున్న అధికారులు మరియు సిబ్బందితో వారి విధి విధానాలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు. శివారు ప్రాంతాలు,నిర్మానుష్య ప్రాంతాలు న్యూ పోర్టు పరిసరప్రాంతాలు ఎక్కువగా ఉన్న స్టేషన్ పరిధిలో యెటువంటి దొంగతనాలు అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైమ్ పోలీసులు పోలీసింగ్ చేయాలనీ క్రైమ్ ప్రివెన్షన్, డిటెక్షన్, ప్రాసీక్యూషన్ కు ఎంతో ఉపయోగ పడే సీసీటీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రౌడీ షీటర్స్ సస్పెక్ట్ షీటర్స్ యొక్క ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలనీ, గంజాయి రవాణాదారులను అరెస్టు చేయాలనీ స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు, విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భముగా తెలియజేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# సినిమా న్యూస్



# మలైకా కొత్త రాగం..ఆధారం ఇదేనా?

మలైకా అరోరా- అర్జున్ కపూర్ మధ్య ఐదేళ్ల పాటు ఏ రేంజ్లో ప్రేమాయణం సాగిందో తెలిసిందే. ఇద్దరి మధ్య భారీ వయసు వ్యత్యాసం ఉన్నా... నెటి జనుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఉన్నా అవేవి పట్టించు కోకుండా ఆ జోడీ ప్రేమని పీక్స్ లోకి తీసుకెళ్లారు. ముంబై వీధుల నుంచి విదేశీ విధుల వరకూ ఎక్కడ చూసినా ఈ జోడీనే కనిపించేది. ఇద్దరి మధ్య అన్యోన్యత చూసి వివాహం చేసుకుంటారనే ప్రచారం బలంగా సాగింది. కానీ ఇప్పుడా బంధం మధ్య బీటలు వారినట్లు కనిపిస్తోంది.






కొన్నినెలలుగా ఇద్దరు దూరంగా ఉంటున్నట్లు బాలీవుడ్ మీడియా కథనాలు వెడెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇద్దరు కలిసిన సందర్భాలు ఈమద్య పెద్ద గా కనిపించలేదు. అర్జున్ కపూర్ బర్త్ డే రోజున మలైకా విష్ చేసింది లేదు. ఆ వేడుకల్లో ఎక్కడా ఆమె కనిపించనూ లేదు. దీంతో ఇద్దరి మధ్య బ్రేకప్ కి మరింత బలమైన సాక్ష్యంగా మారింది. సరిగ్గా ఇదే తరుణలో మలైకా ఓ మిస్టరీ మ్యాన్తో దిగిన ఫోటోను పోస్ట్ చేసింది. దీంతో మలైకా కొత్త రాగం కోరుకుంటుందా? అన్నసందేహాలు బలపడుతున్నాయి. ఇన్స్టాగ్రామ్ స్టోరీలో ఒక పోస్ట్ను పోస్ట్ చేసింది. %-%ప్రతి ఆనందం%శౌ% ప్రేమపూర్వకమైన పదం%శౌ% ప్రతి చర్య మన ఆత్మ సౌందర్యానికి ప్రతిబింబం' అంటూ ఇన్ స్టాలో రాసుకొచ్చింది. దీంతో మలైకా కొత్త వాడితో ప్రేమలో పడిందా? అన్న సందేహాలు మొదలయ్యాయి. అమ్మడి నుంచి వచ్చిన తాజా హింట్ రెండవ సాక్ష్యంగా కనిపిస్తుంది. అయితే ఇంతవరకూ మలైకాగానీ, అర్జున్ కపూర్ గానీ విడిపోయినట్లు ఎక్కడా ప్రకటించలేదు. విడిపో యినట్లు ప్రచారం సాగిన సందర్భంలో ఇద్దరు కలిసి ఉన్న ఫోటోని పోస్ట్ చేసి వాటికి చెక్ పెట్టారు. కానీ ఇప్పుడా ఛాన్స్ ఇద్దరు తీసుకుంటున్నట్లు కనిపించలేదు. మరి ఇద్దరి మధ్య అసలేం జరుగుతందన్నది? తెలియాల్సి ఉంది.

# ఆ నాటి బొంబాయి బ్యూటీలా నేటి ఈ బ్యూటీ!



'బొంబాయి' సినిమాలో మనీషా కోయిరాలాని మణిరత్నం ఎంత అందంగా..అద్భుతంగా హైలైట్ చేసారో తెలిసిందే. ముస్లిమ్ యువతి పాత్రలో మనీషా ఆహార్యం ఆమె అందాన్ని మరింత రెట్టింపు చేసింది. ముస్లిమ్ యువతి గెటప్ లో నేపాల్ బ్యూటీ ఎంతో అందంగా నాటి యవతని అలరించింది. ఆ తర్వాత చాలా మంది దర్శకులు ఆతరహా ప్రయత్నాలు చేసారు గానీ సక్సెస్ అవ్వలేదు. అలాంటి గెటప్ తనికి మాత్రమే సూటవుతుందని మనీషా కోయిరాలా రుజువు చేసింది. తాజాగా నాటి మనీషా లుక్ నే తలపించింది ఈ బ్యూటీ. తెలుపు వర్ణం దుస్తుల్లో వామికా గబ్బి ముస్తాబైన విధానం..కెమారాకి ఇచ్చిన ఫోజులు చూసి ఒక్క క్షణం నాటి మనీషా కోయిరాలాని గుర్తు చేసిందంటే అతిశయోక్తి కాదు. డార్క్ నైట్లో వైట్ కలర్ బ్యూటీలో ఎంతో అందంగా హైలైట్ అవుతుంది వామికా. నేచురల్ లుక్ లో ఎంతో అందంగా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఒక్క క్షణం పాటు అమ్మడు బొంబాయి రోజుల్లోకి తీసుకెళ్లిపోయింది. వామికా బ్యూటీకి నెటి జనులు ఫిదా అవుతున్నారు. ఇక వామికా గబ్బీ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇండస్ట్రీలో చాలా కాలంగా ఉంది. కానీ అమ్మడికి ఇంకా ఆశించిన గుర్తింపు దక్కలేదు. ఇప్పుడిప్పుడే ఫేమస్ అవుతుంది. చెప్పుకోవడానికి చాలా సినిమాలు చేసింది. కానీ గుర్తింపును తెచ్చిపెట్టినవి కొన్నిచిత్రాలే. దీంతో బాలీవుడ్ లో పర్మినెంట్ ఐడెంటిటీ కోసం ప్రయత్నాలు చేస్తోంది. మునుపటి కంటే మెరుగ్గానే సినిమాలు చేస్తోంది. గతేడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. వాటిలో సీనియర్ భామలతో కలిసి నటించింది. ప్రస్తుతం మూడు భాషల్లో సినిమాలు చేస్తోంది. హిందీలో %-%బేబి జాన్%-% లో నటిస్తోంది. ఇందులో వరుణ్ ధావన్ హీరోగా నటిస్తున్నాడు. ఆయన కు జోడిగా ఫస్ట్ లీడ్లో కీర్తి సురేష్ నటిస్తుండగా, సెకెండ్ లీక్ కి వామికా ఎంపికైంది. ఇందులో అమ్మడి పాత్ర కీలకమైంది. ఈ సినిమాపై చాలా ఆశలే పెట్టుకుంది. ప్రస్తుతం సెట్స్ లో ఉంది. అన్నిపనులు పూర్తి చేసి ఈ ఏడాది డిసెంబర్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

# సముద్రంలో ఓ అందమైన ముత్యపు బొట్టులా!



టాలీవుడ్ కి ఉవ్వెత్తున దూసుకొచ్చింది ముంబై బ్యూటీ సీరత్ కపూర్. తొలి సినిమా సక్సెస్ తోనే అమ్మడి ఎనర్జిని జనాలకి ఎక్కించింది. దీంతో వరుసగా ఐదారు సినిమాలు చేసింది. కానీ ఫలితాలు నిరాశ పరచడంతో వేగం తగ్గింది. గత మూడేళ్లగా సినిమా ఛాన్సులే రాలేదు. ఇటీవలే శర్వానంద్ హీరోగా నటించిన 'మనమే' సినిమాలో మెరిసింది. ఆ సినిమా హిట్ అయితే మరోఛాన్స్ ఉండేదిగానీ ఇప్పుడా ఛాన్స్ కనిపించలేదు. ప్రస్తుతానికి తెలుగులో ఛాన్సుల కోసం ఎదురు చూస్తోంది. అయినా ఇన్ స్టాలో సీరత్ క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఇప్పటికీ అదే జోష్ తో నెట్టింట హల్చల్ చేస్తుంది. కొత్త ఫోటోలతో కుర్రాళ్లను హీటెక్కిస్తుంది. ముంబై బ్యూటీ తనలో మోడ్రన్ యాంగిల్ ని ఛాన్స్ దొరికనప్పుడల్లా ఎలివేట్ చేస్తుంది. తాజాగా బ్యూటీ డిజైనర్ ఔట్ ఫిట్ లో ఆహా అనిపించింది. అందమైన బౌలులో వికసించిన బుట్టబొమ్మనే తలపించింది. వెండి కలర్ డిజైన్ ఔట్ ఫిట్ లో సీరత్ మెరిసిన వైనం వావ్ అనిపిస్తుంది. హిప్ టూ బాటమ్ డిజైన్.. మ్యాచిం గ్ నెక్ అండ్ టాప్ ని కవర్ చేస్తూ తయారు చేసిన బ్లౌజులో మరింత అందంగా హైలైట్ అవుతుంది. అమ్మడి నటుడు అందమైన కుండ మాదిరి హైలైట్ అవుతుంది. ఇక సీరత్ హెయిర్ స్టైల్ రెగ్యులర్ భిన్నంగా సంథింగ్ స్పెషల్ గా నిలిచింది. రింగు రింగుల జుత్తు.. మ్యాకప్...ఐబ్రోస్..ఐస్ ప్రతీది సీరత్ ని మరింత అందంగా తీర్చిదిద్దాయి. బ్లూ బ్యాక్ గ్రౌండ్ లొకేషన్ ఎంతో అందంగా హైలైట్ అవుతుంది. తనని తాను సముద్రంలో ఓ ముత్యపు బొట్టుగా వర్ణించుకుంది.

# ఇన్నర్ సొగసులతో దేవియాని కిల్లర్ లుక్



ఢిల్లీ బ్యూటీ దేవియాని శర్మకు.. టాలీవుడ్ లో మంచి క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే. భానుమతి రామకృష్ణ సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు.. ఫస్ట్ మూవీతో అనుకున్నంత స్థాయిలో హిట్ కొట్టలేకపోయింది. కానీ అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత టీవీ సిరీస్ అనగనగలో నటించింది. అనంతరం స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తెరకెక్కించిన రొమాంటిక్ మూవీలో కీలక పాత్రలో కనిపించి ఆకట్టుకుంది. ఇక సేవ్ ది టైగర్స్, సైతాన్ వెబ్ సిరీసులతో ఎలాంటి క్రేజ్ సంపాదించుకుందో చెప్పనక్కర్లేదు. రెండు సిరీసుల్లోనూ ఆమె యాక్టింగ్ కు మంచి మార్కులు పడ్డాయి. సేవ్ ది టైగర్స్ రెండు సీజన్లలో కూడా చైతన్య కృష్ణ వైఫ్ గా, మోడ్రన్ మహిళగా కనిపించింది. సైతాన్ లో జయప్రద రోల్ లో అదరగొట్టింది. క్యారెక్టర్ డిమాండ్ చేయడంతో అడల్ట్ డైలాగ్స్ చెప్పింది. ఈ రెండు సిరీసుల కొత్త సీజన్లలో కూడా నటిస్తోంది అమ్మడు. సేవ్ ది టైగర్స్-3 షూటింగ్ త్వరలోనే మొదలు కానున్నట్లు తెలుస్తోంది. సైతాన్ సీజన్-2లో దేవియాని రోల్ కీలకంగా ఉండబోతుందని టాక్. ప్రస్తుతం కోలీవుడ్ లో మంచి ఆఫర్స్ కూడా అందుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే సోషల్ మీడియాలో కూడా యమా యాక్టివ్ గా ఉంటోంది దేవియాని శర్మ. తన ఫ్యాన్స్ కోసం ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తుంటోంది. గ్లామరస్ చిత్రాలను పోస్ట్ చేసి సెగలు రేపుతుంటోంది. అటు పద్ధతిగా చీరకట్టులో అందాలు ఆరబోస్తూ.. ఇటు బికినీలో హాలిగా పోజులిస్తూ అందరినీ ఫిదా చేస్తుంటోంది. తన వయ్యారాలతో సోషల్ మీడియాలో హీటు పుట్టిస్తుంటోంది. గ్లామరస్ పిక్స్ కు కేరాఫ్ అడ్రస్ అన్నట్లు సందడి చేస్తుంటోంది. ఒక్కసారి సడెన్ సర్ప్రైజులు ఇస్తూ మైండ్ బ్లాక్ చేస్తుంటోంది. తాజాగా అదిరిపోయే పిక్స్ షేర్ చేసింది బ్యూటీ. క్రేజీ క్యాప్షన్ తోపాటు ట్యాగ్స్ ఇచ్చి నెటిజన్ల దృష్టిని తనవైపు తిప్పుకుంటోంది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com